క్లుప్తంగా

దేశ సమగ్రత పరిరక్షణ అందరి బాధ్యత



ప్రత్తిపాడులో నా మట్టి-నా దేశం ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే పర్వత ప్రసాద్

ప్రత్తిపాడు: దేశ సమగ్రతను కాపాడడం ప్రజలందరి బాధ్యత అని ఎమ్మెల్యే పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్ అన్నారు. ప్రత్తిపాడులో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం 'నా మట్టి – నాదేశం' ర్యాలీ నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఈ ర్యాలీని ఎమ్మెల్యే పర్వత ప్రారంభించారు. మండలంలోని 23 సచివాలయాల నుంచి సేకరించిన మట్టితో ర్యాలీ నిర్వహించారు. మెయిన్‌రోడ్డు, పంచాయతీ కార్యాలయం మీదుగా స్థానిక లయన్స్‌క్లబ్ కమ్యూనిటీ హాలు వరకూ ర్యాలీ కొనసాగింది. కమ్యూనిటీ హాలు ప్రాంగణంలో కూచిపూడి నృత్యాన్ని అభినయించిన అంజనీని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, గ్రామ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్ బాబు, కార్యదర్శి ద్విభాష్యం శ్రీనివాసరావు, ఏపీఎం వై. వెంకట్, గుడాల వెంకటరత్నం, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి భూమి పూజ



కొమ్మనాపల్లిలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన వైస్ ఎంపీపీ గంగబాబు

తొండంగి: మండలంలోని కొమ్మనాపల్లి ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శుక్రవారం వైస్ ఎంపీపీ నాగం గంగబాబు భూమిపూజ చేశారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా ఆదేశాల మేరకు మండల పరిషత్ నిధులు రూ.20 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పసపులేటి సతీష్, వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గాబు రాజు, పార్టీ నాయకులు కొయ్యా మురళి, దడాల విజయ్, కోన సూర్యనారాయణ, ఎంపీటీసీ పెండ్యాల రామకృష్ణ, కుర్రా శ్రీను, శివకోటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో నగదు రహిత లావాదేవీలు



కాకరాపల్లి సచివాలయంలో డిజిటల్ పేమెంట్స్‌ను పరిశీలిస్తున్న అరుణ్‌కుమార్

కోటనందూరు: గ్రామ సచివాలయాల్లో నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహిస్తున్నట్లు పంచాయతీ విస్తరణాధికారి జి.అరుణ్‌కుమార్ తెలిపారు. కాకరాపల్లి గ్రామ సచివాలయంలో శుక్రవారం నగదు రహిత లావాదేవీలను ఆయన పరిశీలించారు. ఇంటిపన్ను, ఇతర పన్నుల వసూలులో మరింత పారదర్శకతను పాటించేందుకు ప్రభుత్వం నగదు రహిత లావాదేవీలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించి నగదు రహిత లావాదేవీలు చేసేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న 15 గ్రామ సచివాలయాల పరిధిలో ఆన్‌లైన్ పేమెంట్స్ జరుగుతున్నాయని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రాజా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అల్లిపూడిలో 'పొలంబడి'



సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ చంద్రశేఖర్

కోటనందూరు: వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వరికి ఆశించే తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి కేజే చంద్రశేఖర్ సూచించారు. మండలంలోని అల్లిపూడిలో శుక్రవారం డాక్టర్ వైఎస్సార్ పొలంబడి నిర్వహించారు. ప్రస్తుతం వరికి ఆశించే తెగుళ్లు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. మందుల పిచికారీలో వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. తెగుళ్ల గుర్తింపు, నివారణ మార్గాలపై వీఏఏలకు శిక్షణ ఇచ్చారు. వరి పొలాలను సందర్శించి తెగుళ్ల గుర్తింపుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓ కేవీ శివకుమారి, రైతులు పాల్గొన్నారు.



వల్లూరులో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న ప్రజా ప్రతినిధులు



లింగంపర్తిలో సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న నాయకులు



తునిలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ సుధారాణి



బెండపూడిలో రోగులకు కిట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ఖర్చు లేకుండా ఖరీదైన వైద్యం

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- వలు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

కిర్లంపూడి/గండేపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదలకు పైసా ఖర్చు లేకుండా ఖరీదైన వైద్యం అందిస్తున్నారని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. కిర్లంపూడి మండలం శృంగరాయునిపాలెం, గండేపల్లి మండలం సింగరంపాలెంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను సందర్శించారు. వైద్య సురక్ష శిబిరంలో మెరుగైన వైద్యం అందుతుందా ? అని శిబిరానికి వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు తమ గ్రామాల్లోనే అనుభవజ్ఞులైన వైద్యులతో 17 రకాల వైద్య పరీక్షలు చేసి 120 రకాల మందులు అందజేస్తున్నారన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యం కోసం పెద్దాసుపత్రులకు రిఫర్ చేస్తున్నారన్నారు. ఈ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గర్భిణులకు పోషకాహార కిట్లు, రోగులకు మందుల కిట్లలను అందజేశారు. శృంగరాయునిపాలెంలో 650 మందికి, సింగరంపాలెంలో సుమారు 500 మందికి డాక్టర్లు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జ్యోతుల రామస్వామి, సూతి శ్రీను, పెంటకోట నాగబాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బూసమ్మ, వైద్య సిబ్బంది కె.భాస్కరరావు, ఎస్.వెంకటరమణ, అప్పలకొండ, ఎం.మధు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



శృంగరాయునిలెంలో మందుల కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే చంటిబాబు



ఏలూరులో పోషకాహార కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే పర్వత ప్రసాద్

పేద ప్రజలకు వైద్యం భారం కాకూడదనే..

ప్రత్తిపాడు: పేదలకు వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు చేశారని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. మండలంలోని ఏలూరులో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సమూల మార్పులు తీసుకువచ్చి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు మందుల కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, జేసీఎస్ మండల కన్వీనర్ రామిశెట్టి చినబాబు, ఎంపీటీసీలు దాడిశెట్టి రాణి, తటవర్తి రామన్నదొర, ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు, వైద్యాధికారి ఆర్‌ఆర్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

జీవన ప్రమాణాల పెంపు

తుని రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయని ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము అన్నారు. మండలం వల్లూరులో శుక్రవారం సర్పంచ్ కుర్ర విజయలక్ష్మి అధ్యక్షతన తేటగుంట పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె.అన్వేషి పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్యనాగేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ సకురు నాగేంద్ర నెహ్రూ, ఎంపీటీసీ పెదకాపు తాతారావు మందుల కిట్లను పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గంటా చక్రరావు, మండల అధ్యక్షుడు దుంగల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పోతల రమణ, తాండవ షుగర్స్ మాజీ చైర్మన్ నాగం దొరబాబు, మాజీ వైస్ ఎంపీపీ కుర్ర బాబ్జి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

లింగంపర్తిలో..

ఏలేశ్వరం: మండలంలోని లింగంపర్తిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మీదేవి ప్రారంభించారు. ప్రభుత్వ వైద్యులు శ్రీలక్ష్మి, పాపారావు ఆధ్వర్యంలో సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి వైస్ ఎంపీపీ రాజ్యలక్ష్మీదేవి, వైఎస్సార్ సీపీ నేతలు మందుల కిట్లను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు చిక్కాల లక్ష్మణరావు, అడపా పార్థసారథి, నీరుకొండ సత్యనారాయణ, అలమండ చలమయ్య, గొంతిరెడ్డి సూరిబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం

జగ్గంపేట: గ్రామాల్లోని పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని వెంగాయ్యమ్మపురంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. డాక్టర్లు 320 మందికి వైద్య పరీక్షలు చేశారు. రోగులకు ఎమ్మెల్యే మందుల కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ బండారు రాజా, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత జ్యోతుల రామస్వామి, పార్టీ నాయకులు చల్లా సత్తిబాబు, అప్పాని నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ బాబూరావు, గణేష్, ఎంపీడీఓ వసంతకుమార్ పాల్గొన్నారు.

నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం

తుని: నిరుపేదలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ ఏలూరి సుధారాణి అన్నారు. స్థానిక 10వ సచివాలయం పరిధిలో శుక్రవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. వైద్య సేవలు పొందిన వారికి మందుల కిట్లు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఏలూరి బాలు, మున్సిపల్ వైస్ చైర్మన్ పామర్తి మహేష్, గాంధీసత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షులు రేలంగి రమణాగౌడ్ పాల్గొన్నారు.

పేదల సంజీవని ఆరోగ్య సురక్ష

తొండంగి: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద, మధ్య తరగతి వర్గాలకు సంజీవని వంటిదని వైస్ ఎంపీపీ నాగం గంగబాబు అన్నారు. మండలంలోని బెండపూడిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందుల కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పసపులేటి సతీష్, వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గాబు రాజు, పార్టీ నాయకులు కొయ్యా మురళి, దడాల విజయ్, పార్టీ మండల యూత్ కన్వీనర్ ఆరుమిల్లి ఏసుబాబు, ఏలేటి ధర్మరాజు, గొంతెన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ములగపూడిలో..

రౌతులపూడి: మండలంలోని ములగపూడిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సీహెచ్‌వీవీ సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జిగిరెడ్డి శ్రీను ప్రారంభించారు. డాక్టర్లు 436 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. కంటి వెలుగులో భాగంగా 170 మందికి పరీక్షలు చేసి 110 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు.

చేనేత కార్మికుల అభ్యున్నతికి కృషి

- కర్నూల్ ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్
- ఒమ్మంగిలో చేనేత కార్మికులకు యంత్రాలు పంపిణీ

ప్రత్తిపాడు రూరల్: చేనేత కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని కర్నూల్ ఎంపీ డాక్టర్ సింగారి సంజీవ్ కుమార్ అన్నారు. మండలంలోని ఒమ్మంగిలో 385 మంది చేనేత కార్మికులకు శుక్రవారం రూ.1.31 కోట్ల విలువ చేసే పరికరాలను కాకినాడ ఎంపీ వంగా గీత, ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్‌తో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా రూ.270 కోట్లు ఖర్చు చేస్తే, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క ఏపీలోనే రూ.225 కోట్లు ఖర్చు చేసి చేనేత కార్మికులకు అండగా నిలిచారన్నారు. వైఎస్సార్ చేనేత నేస్తం పథకంతో ప్రభుత్వం నేత కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించిందన్నారు. ఎంపీ వంగా గీత మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో చేనేత కార్మికుల జీవన ప్రమాణం మెరుగు పడిందన్నారు. ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ మాట్లాడుతూ ఒమ్మంగి చేనేత సహకార ఉత్పత్తి విక్రయ సంఘం భవన నిర్మాణానికి రూ.25 లక్షలు నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఇప్పటికే భవన నిర్మాణానికి 18 సెంట్లు స్థలాన్ని కేటాయించినట్లు వివరించారు. కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ ఏడీ కె.పెద్దిరాజు, కుడా చైర్‌పర్సన్ చంద్రకళాదీప్తి, ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ రామిశెట్టి చినబాబు, పార్టీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు, అన్నవరం ట్రస్టు బోర్డు సభ్యుడు దోశ చిట్టిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, పార్టీ యూత్ ప్రెసిడెంట్ రామిశెట్టి బులి రామకృష్ణ, పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు చింతల రాజు, సొసైటీ చైర్మన్లు కొప్పన గంగారావు, గొంతిన సురేష్ పాల్గొన్నారు.



ఒమ్మంగిలో చేనేతలకు చెక్కు అందజేస్తున్న ఎంపీలు సంజీవ్ కుమార్, గీత, ఎమ్మెల్యే పర్వత ప్రసాద్

రైతుల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

కిర్లంపూడి: రైతుల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని ఎస్.తిమ్మాపురంలో పంట పొలాలను శుక్రవారం ఏఓ జోకా అమృతా, ఎంపీపీ తోట రవితో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. రాయితీపై ఎరువులు, విత్తనాలు సక్రమంగా అందుతున్నాయా ? అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ నారు నుంచి పంటను అమ్మే వరకూ రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. పంటల సాగులో మెలకువలు, అధిక దిగుబడి, మందుల వాడకంపై 'వైఎస్సార్ పొలంబడి' ద్వారా అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు సాగు చేసిన పంటలకు తప్పనిసరిగా ఈ–క్రాప్, ఈ–కేవైసీ వంద శాతం పూర్తి చేయాలని, ఆర్బీకేల్లో ఎరువుల కొరత లేకుండా చూడాలని ఏఓ జోకా అమృతాకు సూచించారు. వైఎస్సార్ సీపీ నేత పెంటకోట నాగబాబు, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఆర్బీకే భవనం ప్రారంభం

గండేపల్లి: గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో రైతాంగానికి ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యాయని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పేర్కొన్నారు. మండలంలోని రామయ్యపాలెంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు ఆర్బీకేల్లో తక్కువ ధరలకే లభిస్తున్నాయన్నారు. వ్యవసాయ సిబ్బంది రైతులకు తగిన సూచనలు సలహాలు ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎంపీపీ చలగళ్ల దొరబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్లూరి మధు, గండేపల్లి సొసైటీ అధ్యక్షుడు కేతిన బాబి, రామయ్యపాలెం సర్పంచ్ మైలవరపు వెంకటలక్ష్మి, సింగరంపాలెం సర్పంచ్ బుద్దరాజు గణపతి రాజు, ఎంపీడీఓ రామన్, తహసీల్దార్ సత్యనారాయణ, సీడీపీఓ పూర్ణిమ పాల్గొన్నారు.



ఎస్.తిమ్మాపురంలో పంట నమోదు రికార్డులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణ చంద్ర ప్రసాద్
- ఏలూరులో గడప గడకూ మన ప్రభుత్వం

ప్రత్తిపాడు: రాష్ట్రంలోని ప్రతి గడపకూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. మండలంలోని ఏలూరులో శుక్రవారం ఆయన 'గడపగడకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గడిచిన నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సంక్షేమ ఫలాలను వివరించారు. సంబంధిత బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధితో పాటు ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. మహిళలు, రైతుల సంక్షేమం కోసం పలు పథకాలును అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం ఒక్కో సచివాలయానికి రూ. 20 లక్షలు మంజూరు చేస్తారన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, జేసీఎస్ మండల కన్వీనర్ రామిశెట్టి చినబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, వైస్ ఎంపీపీ బంకు శ్రీను, వైఎస్సార్ సీపీ నాయకులు దాడిశెట్టి చక్రధర్, కొట్టేటి రాయుడు, జామి మాణిక్యం, చినశంకర్లపూడి సర్పంచ్ ఏపూరి రామారావు ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు, వలంటీర్లు పాల్గొన్నారు.



ఏలూరులో గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పర్వత ప్రసాద్

బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం

ఏలేశ్వరం: బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ అన్నారు. మండలంలోని సిరిపురంలో శుక్రవారం బీజేపీ మండలాధ్యక్షుడు ఏనుగు ధర్మరాజు ఆధ్వర్యంలో బూత్ కమిటీల ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలో గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. బీజేపీ నాయకులు కొల్లా శ్రీనివాస్, కర్రి ధర్మరాజు, దాకే కృష్ణారావు పాల్గొన్నారు.

ఎస్ఈబీ దాడుల్లో ముగ్గురి అరెస్టు

ప్రత్తిపాడు: స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు స్థానిక ఎస్ఈబీ సీఐ పి.అశోక్ తెలిపారు. గజ్జనపూడిలో ఐదు లీటర్ల సారాతో గంగు చినతల్లి, చిల్లంగిలో ఐదు లీటర్ల సారాతో దయ్యాల సత్తిబాబును అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు. సారా కేసులో పరారీలో ఉన్న గిడుతూరి దుర్గను అరెస్టు చేశామన్నారు.

సరస్వతీ నమస్తుభ్యం



సీతంపేటలో సరస్వతీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

- సరస్వతీదేవిగా దర్శనమిచ్చిన జగన్మాత
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు

తుని రూరల్: శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు శుక్రవారం కనకదుర్గమ్మ సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కుమ్మరిలోవ తపోవనం ఆశ్రమంలో పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతీ మహాస్వామి, వేద పండితులు, వేద విద్యార్థులు రాజరాజేశ్వరి అమ్మవారికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు, గోపూజ నిర్వహించారు. లోవ దేవస్థానంలో తలుపులమ్మ అమ్మవారికి అర్చకులు విశేష పూజలు చేశారు. కొత్త సూరవరం, వల్లూరు, తేటగుంట, డి.పోలవరం, వి.కొత్తూరు, చామవరం, కేఓ.మల్లవరం, తదితర గ్రామాల్లో విద్యార్థులు సామూహిక సరస్వతీ పూజలు నిర్వహించారు.

సామూహిక కుంకుమ పూజలు

ఏలేశ్వరం: దేవీ నవరాత్రుల్లో భాగంగా పట్టణంలో శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. స్థానిక తోటవీధిలోని ఆలయం వద్ద మహిళలు తెలవారుజామున, సాయంత్రం అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. స్థానిక దిబ్బపాలెం సంతోషిమాత ఆలయం వద్ద, లింగవరం కాలనీ, ఆర్టీసీ కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి ఆలయాల వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

సరస్వతీదేవిగా అమ్మవారు

గండేపల్లి: శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా తాళ్లూరు శివాలయంలో బాలాత్రిపుర సుందరి అమ్మవారు శుక్రవారం సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.

అన్నసమారాధన

తొండంగి: దేవీ శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా గోపాలపట్నం రామాలయం వద్ద శుక్రవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. తొలుత కనకదుర్గమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు ఐదు వేల మందికి అన్నదానం చేశారు. గ్రామ పురగిరి క్షత్రియ సంఘం యువత సేవలందించారు.

సరస్వతీదేవిగా గోపాలపట్నం నేరేళ్లమ్మ

తొండంగి: దసరా ఉత్సవాల్లో భాగంగా గోపాలపట్నం నేరేళ్లమ్మ అమ్మవారు శుక్రవారం సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శమిచ్చారు. ఆలయ ధర్మకర్త యడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించి పూజలు చేశారు.

సామూహిక అక్షరాభ్యాసం

జగ్గంపేట: మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక వివేకానంద విద్యా సంస్థల్లో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్, వైఎస్సార్ సేవాదళ్ కార్యదర్శి ఒమ్మి రఘురాం, జెడ్పీటీసీ సభ్యురాలు బిందు మాధవి ఆధ్వర్యంలో 40 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.

సరస్వతీదేవిగా దేవీచౌక్ కనకదుర్గమ్మ

గోకవరం: మండల వ్యాప్తంగా దేవీశరన్నవరాత్ర ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు శుక్రవారం గోకవరంలో ప్రసిద్ధిగాంచిన దేవీచౌక్ ఆలయంలోని కనకదుర్గమ్మ సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు వల్లూరి జగన్నాథశర్మ, శ్రీనివాస్‌శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. వీరభద్రునిగడ్డలోని కనకదుర్గమ్మ సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మూలనక్షత్రాన్ని పురస్కరించుకుని చిన్నారులు సామూహిక సరస్వతీదేవి పూజలు నిర్వహించారు.

నేడు లలితాత్రిపురసుందరీదేవి అలంకారం

శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శనివారం గోకవరంలోని దేవీచౌక్ కనకదుర్గమ్మ లలితాత్రిపురసుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారు.



ఏలేశ్వరం తోటవీధిలో సామూహిక కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

సరస్వతీదేవిగా కనకదుర్గమ్మ

శంఖవరం: శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా సీతంపేటలోని మీనాక్షి అమ్మవారు శుక్రవారం సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

రత్నగిరిపై అమ్మవార్లకు చండీ హోమం

అన్నవరం: రత్నగిరి తొలిపావంచా వద్ద కొలువైన కనకదుర్గ అమ్మవారి జన్మనక్షత్రం 'మూల' సందర్భంగా శుక్రవారం కొండపై వనదుర్గమ్మ, కనకదుర్గ అమ్మవార్లకు చండీ హోమం నిర్వహించారు. పండితులు ఉదయం 9 గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి హోమం ప్రారంభించారు. 11 గంటలకు హోమగుండంలో హోమద్రవ్యాలను సమర్పించి పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.